కర్నూలు | నంద్యాల వార్త

7 డిసెంబరు 2022 బుధవారం పేజీలు 4

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..!

ఆదోని,డిసెంబరు 6,ప్రభాతవార్త : పట్టణంలోని 41వ వార్డు శుక్రవార్‌పేట,14వ వార్డు కార్వన్‌పేటలో తెదేపా నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్న మార్కెట్ దగ్గర మారెమ్మ అవ్వ,సుంకులమ్మ అవ్వ గుడిలో పూజా కార్యక్రమం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు క్లస్టర్ యూనిట్ సభ్యులు కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు హాజరై పర్యవేక్షించడం జరిగింది. అలాగే అక్కడున్న ప్రజలు వారి వీధి సమస్యలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బిసిల జపం చేసి అధికారంలోకి వచ్చాక బిసిలపైన దాడులకు తెగబడుతుందన్నారు. సిఎం జగన్ ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం సరైంది కాదన్నారు. మొన్న జరిగిన రాయలసీమ గర్జన సక్సెస్ అయ్యిందా.. లేదా..అనేది వాళ్లకే తెలియాలన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డి శంకర్, బాలాజీ,సున్నంబట్టి లక్ష్మన్న,మల్లికార్జున, హనుమంతు, శివ,మహానంది,గిడ్డయ్య, యువరాజు,తిమ్మప్ప, మునియప్ప,హుసేని,మహేంద్ర పాల్గొన్నారు.

గుడ్డుపై.. గరం..గరం

- : విచారణలో నిజమని తేలితే సిడిపిఓలదే బాధ్యత
- : ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల బాధ్యతారాహిత్యంపై మంత్రి అసహనం
- : పరిష్కారం కాని గత సమావేశాల విజ్ఞప్తులు..
- : కొత్తపల్లి ప్రాథమిక సహకారం సంఘంలో రూ.10 కోట్ల అవినీతి
- : ప్రోటోకాల్ పాటించని అధికారులు : జడ్పిటిసిలు
- : జడ్పీ 2023-24 అంచనా బడ్జెట్‌కు సభ్యుల ఆమోదం 2లో

కర్నూలు జిల్లా పరిషత్, డిసెంబర్ 6, ప్రభాతవార్త : ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలు, చిన్న పిల్లలకు అందజేసే కోడి గుడ్డుపై ప్రజాప్రతినిధులు (జడ్పిటిసిలు, ఎంపిటిసిలు) గళమెత్తారు. మహిళల్లో రక్తహీనత తగ్గించడం, పిల్లల ఆరోగ్యం పెంచడం కోసం ప్రభుత్వం అందించే పౌష్టికాహారమైన కోడి గుడ్లులో నాణ్యత లేదని, నెలకు ఒక సారి సెంటర్లకు సరఫరా చేయడంద్వారా అవి వాసన వస్తున్నాయని, ఇక బాలామృతం పశువులకు దాణాగా ఉపయోగిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేదని ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ ఇరత శాఖల అధికారులతో పర్యవేక్షణ చేయిస్తామని, అందులో నాణ్యత లేదని తేలితే సిడిపిఒలే బాధ్యత వహించాలని, చర్యలు తప్పవని సూచించారు. మంగళవారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్‌రెడ్డి, ఆళ్లగడ్డ, కోడుమూరు ఎమ్మెల్యేలు గంగుల బిజేంద్రారెడ్డి, జె.సుధాకర్ బాబు, కోఆప్షన్ మెంబర్ ఇసాక్, కర్నూలు, నంద్యాల జిల్లా కలెక్టర్లు పి.కోటేశ్వరరావు, మనుసూర్ జిలానీ సమూన్ రెండు జిల్లాల జెసిలు, జెడ్పీసిఇఒ జి.నాసరరెడ్డి, డిపూ్యటీ సిఇఒ కె.వెంకట సుబ్బారెడ్డి, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఇటీవల మరణించిన ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి, ఆలూరు ఎంపిపి సుభాషినిల ఆత్మకు శాంతి కలగాలని 2 నిమిషాలు సభలో సభ్యులందరు మౌనం పాటించారు. అనంతరం సమావేశంలో గ్రామీణాభివృద్ధి, మహిళాభివృద్ధి-శిశుసంక్షేమం, పౌరసరఫరాల శాఖలపై చర్చించాలని మూడు ప్రధాన అంశాలను అజెండా ఏజెండాగా నిర్ణయించామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళాభివృద్ధి..

హిందు మతం.. మానవ జీవన విధానం

- శ్రీ మద్దిలేటిస్వామి క్షేత్రం తిరుమల తరహాలో అభివృద్ధి
- ఆలయ ప్రహరి శ్రీచక్ర ఆకారంలో నిర్మాణం
- స్వామివారి పాదంలో ప్రవచనాల వేదిక,ఉద్యానవనం,వసతి గృహం ఏర్పాటు
- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల,డిసెంబర్6,ప్రభాతవార్త: హిందు మతంలో వాయువు,నీరు,భూమి,చెట్టు,ప్రకృతిని ఆరాధించడం మానవవళి జీవన విధానానికి నిదర్శనమని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు.ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుమలలోని వివిధ వసతుల ఏర్పాటు,వేరు వేరు ప్రాంతాల్లో ఎలా చేపట్టారో అలాగనే మద్దిలేటిస్వామి క్షేత్రంలో చేపట్టి పరిశు భ్రతకు,ఆధ్యాత్మిక చింతనకు నిలయంగా మారుస్తామని ఆయన అన్నారు.ఇప్పటికే నిర్మాణమైన అమ్మవారి ఆలయం,నిర్మాణంలో ఉన్న స్వామివారి ఆలయం చుట్టు స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్ విజయవాడ విద్యార్థులచే ఇచ్చిన శ్రీచక్ర ఆకారంలో ప్రహరిగోడ నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు.అలాగే స్వామివారి పాదమండపం వద్ద స్వామివారి పాదాన్ని గుర్తు చేసేలా బొటనవేలు నందు ప్రవచనాల వేదిక,ఇతర వేళ్లల్లో కాటేజీ నిర్మాణం,వసతి గృహ నిర్మాణం,పాదమంతా ఉద్యానవనం అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆర్కిటెక్ విద్యార్థులు ఇచ్చిన ప్రణాళికతో నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.దీంతో ఆధ్యాత్మిక చింతనకు నిలయంతోపాటు సుందరంగా రూపుదిద్దుకోనున్నదని ఆర్థిక మంత్రి అన్నారు.ఇప్పటికే ప్రభుత్వం ద్వారా రూ.20కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా ఆర్ఎస్ రంగాపురం నుండి టోల్‌గేట్ వరకు రూ.10కోట్లతో డబుల్ రోడ్డు,టోల్‌గేట్ నుండి స్వామివారి ఆలయం వరకు రూ.6కోట్లతో సిమెంట్ రోడ్డు పనులు చేపట్టడం జరిగిందన్నారు.అలాగే ఆలయ నిధుల్లో రూ.9కోట్లను వెచ్చించి అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని అయినప్పటికి స్వామివారి డబ్బులు మరో రూ.7కోట్లు ఉన్నాయని ఆయన అన్నారు.గత పాలక మండలి తీసుకున్న చర్యల వల్లే స్వామివారి ఆదాయం పెరగడంతోపాటు నిల్వలు ఉండగలిగాయని ఆయన అన్నారు.స్వామివారికి సేవ చేయడమనేది మనమనుకుంటే వచ్చేదికాదని భగవంతుడు తాను చేయించుకోవాలనుకుంటే మనకి ఆ బాధ్యత లభిస్తుందని పాలక మండలి గుర్తించాలని హితవు పలికారు.అనంతరం 2లో

వైసీపీ పాలనలో రాష్ట్రం దివాళా..!

- అభివృద్ధిలో 50 ఏళ్లు వెనక్కి ఇదేం ఖర్మ.

నందవరం, డిసెంబరు 6, ప్రభాతవార్తః వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రం అన్నిరంగాల్లో విఫలమై దివాళా తీసిందని, రాష్ట్ర అభివృద్ధిలో 50 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందని ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం మండల పరిధిలో మొదటగా ముగతి గ్రామంలో నిర్వహించిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండావిష్కరణ గావించి టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు కీ.శే. ఎన్‌టిఆర్, మాజీ మంత్రివర్యులు కీ.శే. బివి మోహన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతిఇంటికి తిరిగి వైసీపీ పార్టీ హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకోవాలని టిడిపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల ముందు ఎండగట్టారు.రాష్ట్రాన్ని అన్నివిధాల తీర్చిదిద్దే సత్తా ఒక్క చంద్రబాబునాయుడుకే ఉందని ధీమా వ్యక్తం చేశారు. నిరుపేద కుంటుంబలో నిరుద్యోగ సమస్య, అడ్డగోలు నిత్యావసర ధరలు పెంచి అడ్డదిడ్డమైన పాలన చేస్తుందని వైసీపీ పార్టీపై మండిపడ్డారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ముగతి ఈరన్నగౌడ్, మాజీ వైస్ ఎపిపి రమ్మూర్తి స్వామి, మచాపురం మాజీ సర్పంచ్ ఖాసింవలి, పులిచింత మఠం బండెప్ప స్వామి,కొండారెడ్డి,బాలరాజు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ఇదేం ఖర్మ బిసిలకు

కర్నూలు న్యూసిటి, డిసెంబరు 6, ప్రభాతవార్తః ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పదవీబాధ్యతలు చేపట్టిన తరువాత బిసిలను అణిచివేయడమే పనిగా పెట్టుకున్నారని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో బిసిసెల్ పార్లమెంటు అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు అధ్వర్యంలో జరిగిన బిసిల నిరసన కార్య క్రమానికి హాజరైన సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు బిసిలకు ఎన్నోవాగ్దాలు చేశారని వారి ఓట్లను పొంది గద్దెనెక్కిన తరువాత బిసిలను అణిచివేయడంజరుగుతుదందన్నారు.బిసిలనుఓటుబ్యాంకుగానే ఉపయోగించుకున్న జగన్‌రెడ్డి ఉన్నతమైన పదవులన్నింటిని అగ్రవర్ణాల వారికి కట్టబెట్టారని కేవలం బిసిలకు కార్పొరేషన్, చైర్మన్ పదవులు ఇచ్చారు కానీ వాటికి నిధులు కూడ లేకుండా చేశారు. రాష్ట్రంలో బిసిలంతా జగన్ పాలనలో మాకు ఇదేం కర్మ బిసిలకు అని బోరుమంటుంటే బిసిలను ఉద్ధరించేశా అంటూ సభ పెట్టి వారిని మరోసారి మోసం చేసేందుకు సిద్దమవడం సిగ్గుచేటన్నారు. బిసిల అభ్యన్నతిక వెచ్చించాల్సిన రూ.34 వేల కోట్లు, బిసి సబ్‌ప్లాన్ నిధులు మళ్లించడం బిసిలకు ద్రోహం కాదా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థలో 10 శాతం రిజర్వేషన్ కోతకోసి 16,800 మందికి పదవులను దూరం చేయడం బిసిలను దగా చేయడం కాదా, జయహో బీసి అంటూ సభ పెడుతున్న ఈ ప్రభుత్వం మూడున్నర సంవత్సరాల కాలంలో బిసిల కోసం ఏమిచేశారని సభలో చెబుతారో సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో నందిమధు, కె తిరుపాల్‌బాబు, సంజీవలక్ష్మీ, తారానాథ్, రామాంజనేయులు, జేమ్స్, బాబురావు, శివరాజప్ప,పరమేష్, విజయలక్ష్మీ, హత్యాత్‌బీ, అశాలత, ఎల్లగౌడ్, కిట్టు, రాజశేఖర్‌నాయుడు, నరేష్, టివి రాజ్యలక్ష్మీ, నరసింహులు, రామకృష్ణ, దశరద, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ హక్కులతోనే అన్ని వర్గాలకు సమాన అవకాశాలు

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 6, ప్రభాతవార్త రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వార కల్పించిన హక్కులతోనే నేడు సమాజంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందు తున్నాయని బిజెపి రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘ వేంద్ర నగరూరు అన్నారు. అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని బిజెపి జిల్లా అధ్యక్షులు రామస్వామి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం నాయకులు కపిలేశ్వరయ్యలతో కలిసి రాఘవేంద్ర నగరూరు స్థానిక పాత బస్టాండ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ బడుగు మనిషికి స్వేచ్ఛ, సమానత్వం కల్పిస్తూ బడుగు,బలహీన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా రాణించినప్పుడే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని అంబేద్కర్ ఆనాడే భావించి ఆ దిశగా రాజ్యాంగంలో సామాన్య పౌరుడికి దక్కాల్సిన అన్ని హక్కులు పొందు పర్చడం జరిగిందన్నారు. పురుషులతో పాటు మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో మహిళా అభ్యున్నతికి ఎన్నో చట్టాలు చేశారన్నారు. కార్మిక,కర్షక రంగాల సర్వతోముఖాభివృద్ధికి అనేక

ఆర్థికల్స్ పొందుపరచారన్నారు. కాబట్టి అంబేద్కర్ ఆశయ సాధన లక్ష్యంగా బహు జనులందరు ముందుకు సాగుదామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లోకేష్, కోటి, రామచంద్రరెడ్డి, రామాంజి,వర్మ,కాశీ, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చివేశారు

ప్యాపిలి డిసెంబరు6 ప్రభాతవార్త : రాష్ట్రాన్ని వైకాపా ప్రభుత్వం మద్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చివేశారని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డి , రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్‌లు అన్నారు. ప్యాపిలి పట్టణంలో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడేళ్ళలో పెంచిన ధరల వల్ల దేశంలో కెల్లా అత్యధిక ధరలకు రాష్ట్ర ప్రజలు పెట్రోల్‌ను కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల నేడు ఏటా ప్రతి కుటుంబంపై 25వేల రూపాయల భారం పడుతున్న దని పేర్కొనా్నరు. గంజాయి ఎగుమతులలో రాష్ట్రం దేశంలోనే ప్రథమస్థానంలో ఉండటం దారుణమన్నారు. మౌలిక వసతులు లేక రాష్ట్రానికి ఒక్క రూపాయి పెట్టుబడి కూడ రాని దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. మూడు సంవత్సరాల వైకాపా ప్రభుత్వ పాలనలో ఇసుక ధర నాలుగు వందల శాతం పెరిగి రోజు వారి కూలీలకు ఉపాధి లేకుండ చేసిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో టిడిపిని గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రకటించారు. అనంతరం ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి ఆర్ఇ.రాఘవేంద్ర, గౌతంరెడ్డి, గోల్ల రామ్మోహన్, ఎర్రగుంట్ల వెంకటేశ్వరరెడ్డి, చిన్న సుంకయ్య, బోరెడ్డి అభిలాష్, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

నవరత్నాలు..నవమోసాలు..ప్రజలనడ్డి విరిచారు..!

- వైసీపీ పాలనలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి
- మాజీ మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా

నంద్యాల, డిసెంబరు 6, ప్రభాతవార్తః నవరత్నాలు నవమోసాల పేరుతో గత మూడు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలపై అధికభారం మోపి చిన్నాభిన్నం చేసిన ఈవైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టె సమయం దగ్గరలోనే ఉందని మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి భూమా బ్రహ్మనందరెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్ర అదిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు పట్టణంలో 34వ వార్డులో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో ప్రజలు కార్యకర్తలు, నాయకులు, భూమా బ్రహ్మనందరెడ్డికి, ఫరూక్‌కు ఘనసా్వతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. పేదలకు కనీస కల్పనైన కూడు, గూడు, గుడ్డ అందకుండా చేసిందని, లక్షల్లో ఇళ్లు నిర్మించి ఇస్తామని హామి ఇచ్చి ఇళ్ళను లబ్దిదారులకు అందించలేదన్నారు. అమ్మఒడి, నేస్తం,చేయూత అంటూ పథకాలు పెట్టి కేవలం 20 శాతం మందికి కూడ సాయం అందడం లేదన్నారు. పేద ముస్లీంలకు టిడిపి హాయంలో దుల్హన్ పథకం అమలయ్యేదని ఈ పథకాన్ని గత మూడు సంవత్సరాలుగా అటకెక్కించి తాజాగా పదవతరగతి నిబంధన పేరుతో తూట్టు పొడిచారన్నారు. పావులా వడ్డి రద్దుచేసి 0 వడ్డి ఇస్తునా్నమని లక్షనిబంధనలు విధించారన్నారు. మున్సిపాలిటిలో చెత్త కూడ తొలగించకుండా పన్నులు వేస్తున్నారని దుయ్యబట్టారు. ఆస్తిపన్నులు, ఇంటిపన్నులు, నీటి పన్నులు పెంచి ప్రజల జీవన వ్యవస్థలను అస్తవ్యస్తం చేశారని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి బంపరు మెజార్టీతో రాబోతుందని ప్రతికార్యకర్త ఉత్సాహంగా పనిచేసి

ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల టిడిపి అభ్యర్థులను గెలిపించుకునేందుకు కలిసి కట్టుగా పోరాడదామని పిలుపజునిచ్చారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జీ చలపతి, మసీదు చైర్మన్ రిటైర్డు ఉపాధ్యాయులు ఉస్మాన్‌బాష, నబిరసూల్, సలాం, రవి, సునీల్, కమాల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

నంద్యాల క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్తః ట్రాఫిక్ నియంత్రణలకు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు పట్టణంలో డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి ట్రాఫిక్ సిఐ నరేష్ బాబు, మున్సిపల్ ఎంఇ రమణమూర్తి సిబ్బందితో కలిసి ప్రధాన కూడల్లో పరిశీలించారు. రద్దీ ఉన్న ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. సిసి కెమెరాల ద్వారా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు నిఘానేత్రం ఎంతో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం ఉన్న సిసి కెమెరాలను పున:రుద్ధరించడంతో పాటు మరొకొన్ని నిఘానేత్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.

అరాచక పాలనకు చరమగీతం పాడాలి

– టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి

గూడూరు, డిసెంబర్ 6 , ప్రభాతవార్త ః రాష్ట్రంలో నడుస్తున్న అరాచక పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరు మండలం బూడిదపాడు గ్రామంలో ఇదేం ఖర్మా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది టీడీపీ పార్టీ అధికారం వస్తుందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రం అదోగతి పాలైందన్నారు. అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. చంద్రబాబు సభలకు వచ్చే జనాలను చూసి వైకాపాకు భయం పట్టుకుందని, దీనిని జీర్ణించుకోలేక వైకాపా యువగర్జన నిర్వహించి అబాసు పాలైందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రభాకర్,గజేంద్రగోపాల్,సుధాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాసులు, వీరన్న,సురేష్,భాస్కర్,క్రిష్ణ,మద్దిలేటి,తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి నూతన ఎస్సైగా.. చంద్రశేఖర్‌రెడ్డి అటాచ్డ్

వార్తకు స్పందన - వెల్దుర్తి ఎస్సై విఆర్‌కు...

వెల్దుర్తి,డిసెంబర్6,ప్రభాతవార్త : వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్సైగా కోవెలకుంట్లలో పని చేస్తున్న ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డిని అటాచ్డ్‌గా నియమించినట్లు తెలిసింది.వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై రామమోహన్ రెడ్డిని కర్నూలు రేంజ్ డిఐజి ఆదేశాల మేరకు మంగళవారం విఆర్‌కు పంపుతున్నట్లు సమాచారం. ఇతను అక్టోబర్16, 2021లో వెల్దుర్తి ఎస్సైగా పదవీబాధ్యతలు చేపట్టారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు విధులు నిర్వహించారు.అయితే ఇతను 13నెలలు 20 రోజులు ఇక్కడ పనిచేశారు.

గుడ్డుపై.. గరం..గరం

(మొదటి పేజీ తరువాయి)

శిశు సంక్షేమంపై ఐసిడిఎస్ పిడి కుమారి తమ ప్రగతి నివేదికను సమావేశం దృష్టికి తెచ్చారు. అనంతరం ఈ శాఖపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని అధ్యక్షులు వై.పాపిరెడ్డిసభ్యులను కోరారు. ఈ సందర్భంగా కోడుమూరు, జూపాడుబంగ్లా, కొత్తపల్లి, చిప్పగిరి మండలాల జడ్పిటిసిలు, ఎంపిటిసిలు మాట్లాడారు. గర్భిణులు, చిన్న పిల్లలకు అందించే పౌష్టకాహారమైన కోడి గుడ్డు నాణ్యత లేవని, నెలకు ఒక సారి సెంటర్లకు సరఫరా చేయడం ద్వారా గుడ్లు వాసన వస్తున్నాయని సభ దృష్టికి తెచ్చారు. ఎక్కువ మంది సభ్యులు ఇదే విషయంపై చెప్పడంతో మంత్రి కలుగ జేసుకుని ఇకపై సిడిపిఓలు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు.

టివి.9 నగర్‌లో అంగన్‌వాడీ సెంటర్ అవసరం: కోడుమూరు ఎమ్మెల్యే జె.సుధాకర్

15 సంవత్సరాలుగా టివి.9 నగర్‌లో నివాసముంటున్న పేదలకు అంగన్‌వాడీ కేంద్రం లేక పౌష్టికాహారం అందడం లేదని, ఓ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారులేదా సరఫరా చేసి నా యం చేయాలని కోరారు. ఒకే కుటుంబంలో ముగ్గురు వితంతువులు ఉన్నారని వారిలో ఒక్కరికి మాత్రమే వస్తుందని, మిగిలిన వారికి కూడా వచ్చేలాచూడాలని అధికారులను కోరారు. కొత్తపల్లి మండలం కపిశేశ్వరం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరిందని, కొత్తది నిర్మించాలని ఎంపిపి కోరారు.కోడుమూరు మండలంలో బాలామృతంపై అధికారులు అవగాహన కల్పించక పోవడంతో వాటిని పశుల దానాగా వాడుతున్నారని చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూపాడుంగ్లా,క్రిష్ణగిరి, గోస్పాడు మండలాల్లో కూడా ఇదే సమస్య ఉందని ప్రస్తావించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్లేట్లు, గ్లాసులు లేవని, దీంతో గర్భిణులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని త్వరలో కొత్తవి తెప్పించాలని కర్నూలు ఎంపిపి వెంకటేశ్వరమ్మ కోరారు.

చెరువులు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి: ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల

తమ నియోజకవర్గంలోని చిత్రేనిపల్లె, హరినేపల్లి, ముకుందాపురం, శిరివెళ్లలోని నాగుల చెరువు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పొదుపు మహిళలకు ఇచ్చే లోన్ల మంజూరులో బుక్ కీపర్లు చెప్పిందే వేదలంగా చేస్తున్నారని, బుక్ కీపర్లు మహిళలు మాత్రమే ఉండేలామూడేళ్ల కంటే ఎక్కువగా ఉన్నవారిని మార్చాలని కోడుమూరు ఎంపిపి కోరారు. ఆత్మకూరు మండలంలోని బోధకాలు బాధితులకు ఫించన్ మంజూరు చేయాలనిజడ్పిటిసి అధికారులను కోరారు. ఇక పౌరసరఫరాల శాఖ ప్రగతి నివేదికను చదివాక సభ్యులు ఎలాంటి ప్రశ్నలు సందించకపోవడం శోచనీయం. ఫౌరసరఫరాల్లో ప్రభుత్వం అందించేబియ్యం పక్కదారి పడుతున్నా పాలకులు ఎలాంటి ప్రస్తావన తేకపోవడంతో సమావేశంను ముగించారు.

ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై మంత్రి అసహనం :

– ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు గత సమావేశంలో చర్చించిన పనుల్లో పురోగతి లేదని, అధికారులు బాధ్యతా రాహిత్యం వల్ల ప్రజలను నుంచి ప్రభుత్వానికిప్రజాప్రతినిధులకు చెడ్డపేరు తెచ్చేలా ఉన్నారన్నారు. సమావేశాలకు రిపోర్టులు ఇస్తే సరిపోదన్నారు. ఇకనైనా తనను కలిసి పనుల్లో పురోగతి కోసం కృషి చేయాలని, లేదంటే మీ అంతా బాధ్యతా రాహిత్యం మరొకటి ఉండదని అసహనం వ్యక్తం చేశారు.

– మండల అధికారులు ప్రోటోకాలు పాటించడం లేదని, మండల సమావేశాలకు, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను పిలవడం లేదని కౌతాళం, కోడుమూరు

హిందు మతం.. మానవ జీవన విధానం

(మొదటి పేజీ తరువాయి)

పాలక మండలి సభ్యులు 11 మందిచేత కో ఆప్షన్ సభ్యుడు ప్రధాన అర్చకుడు మద్దిలేటిస్వామిచేత ఈవో పాండురంగారెడ్డి అధ్యక్షతన ప్రమాణస్వీకారం జరిగింది.అనంతరం ఛైర్మన్‌గా ఎంపికైన బి.సీతారామచంద్రుడు చేత ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది.ఈ పాలక మండలిని పలువురు దుశ్శాలు వలు, పూలమాలలతో సత్కరించారు.ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లను విడుదలను చేసిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి : శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో డిసెంబర్ 31వ తేది నుండి జనవరి 2వ తేది వరకు జరగనున్న స్వామివారి ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాల గోడపత్రికను రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,ఆలయ పాలక మండలి చైర్మన్ బి.సీతారామచంద్రుడు,పాలక మండలి సభ్యులు,ఈవో పాండురంగారెడ్డితో కలిసి విడుదల చేశారు.బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా,ఆధ్యాత్మికతను మరింత పెంపొందించేలాగా ర్వహించాలని ఆర్థిక మంత్రి హితవు పలికారు.వాల్‌పోస్టర్ల విడుదలలో ముస్లిం మైనార్టీ నాయకుడు వేదిక పై వాల్‌పోస్టర్‌ను ప్రదర్శించడం గమనార్హం.ఆయా కార్యక్రమాలలో మాజీ ఆలయ చైర్మన్ సి.హెచ్.లక్ష్మిరెడ్డి,బీరవోలు నాగేశ్వరరెడ్డి, జి.సి.వెంకటస్వామి,పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు,రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి,అధిక సంఖ్యలో భక్తులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో డా. బిఆర్ అంబేద్కర్‌కు నివాళ్లు

నంద్యాల క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్తః

నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో 66వ డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ, ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి, సిఐ రవీంద్రలు మంగళవారం డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ సామాన్య కుటుంబంలో జన్మించిన ఆయన మహోన్నతవ్యక్తిత్వంతో రాజ్యాంగ నిర్మాతగా భారతరత్నగా వెలుగొందారని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎఆర్ ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

బిసిలను అనచివేతే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన

పత్తికొండ,డిసెంబరు 6,ప్రభాతవార్త : బిసిల అనచివేతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలన సాగిస్తున్నాడని తెదేపా రాష్ట్ర,పార్లమెంట్,మండల కమిటీ నాయకులు మండిపడ్డారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఈ శ్యాంకుమార్ ఆదేశానుసారం పట్టణంలో ఇదేం ఖర్మ మన బిసిలకు అనే కార్యక్రమం నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో దాడులు,దౌర్జన్యాలు,అక్రమ కేసులు తప్ప బిసిలకు ఒరిగిందేమీ లేదన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో అంకెల గారడిలతో బిసిలకు ద్రోహం చేసి బిసి సంక్షేమాన్ని మంటగలిపారన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో బిసిల సత్తా చూపి వైసిపికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం

ఆదోని రూరల్,డిసెంబరు 6,ప్రభాతవార్త : పట్టణంలోని మండల ప్రజాపరిషత్ సమావేశ భవనం నందు మంగళవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ గీతావాణణ మండల స్థాయి అధికారులు వారి విధులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఆధారంగా చేసుకుని 2023-24ఆర్థిక ప్రణాళిక తయారు చేయడం గురించి మండల,గ్రామ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని గౌరవ మండల అధ్యక్షులు జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు మరియు ఆరోగ్య సహాయకులు హాజరు కావడం జరిగింది.

ముగిసిన 40రోజులు అయ్యప్ప దీక్షలు

కోవెలకుంట్ల,డిశంబరు 6,ప్రభాతవార్త : పట్టణంలోని అయ్యప్ప స్వామి అలయంలో 40 రోజుల అయ్యప్ప దీక్షలు ముగియడము మంగలవారము గడ్డంనాగేశ్వరరెడ్డి స్వామి బృందము శబరిమలైకు బయలుదేరారు. స్థానిక గురుస్వామి మరళీకృష్ణ స్వామి 40 మందికి ఇరుముడి ఏర్పాట్లు చేశారు. దీనితో బారీ సమూహము వెంట రాగా ఒకే సారి 40మంది స్వాములు శబరిమలైకు బయలు దేరారు.

కొత్తూరు సుబ్బరాయుడికి 3 కేజీల వెండి పడిగ వితరణ

పాణ్యం, డిశంబర్06, ప్రభాతవార్త ; పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మూడు కేజీల 150 గ్రాముల వెండి నాగపడిగెను మంగళవారం భక్తులు వితరణ చేసినట్లు ఆలయ ఈఓ రామకృష్ణ తెలిపారు. నంద్యాల పట్టణ మేదంవారి వీధికి చెందిన మేదం గురునాథంశెట్టి కుమారుడు, కోడలు మేదం గురుప్రసాద్ ఉమాగౌరి కుమారుడు గురులోహిత్‌లు వారికి స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో సుమారు రూ.2.10 లక్షలు విలువ చేసే 3 కేజీల 150 గ్రాముల వెండి నాగపడిగెను అధికార సిబ్బందికి అందజేశారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వామివారి అభిషేకం, అర్చనలు నిర్వహించి శేష వస్త్రాలు, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు, అర్చకులు సుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీగిరిలో సంప్రదాయ నృత్యప్రదర్శన

శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్06,ప్రభాతవార్త : శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)మంగళవారంనాడు బి.హరిక బిందు,సిద్దేంద్ర కూచిపూడి నాట్య కళాక్షేత్రం,తూర్పుగోదావరి జిల్లా వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మహగణపతిం,శివాష్టకం,ఓం నమశివాయ, శివతాండవంస్తోత్రం తదితర గీతాలకు బి.హరిక,బి.లక్ష్మి బిందు,లాస్య తదితరులు నృత్యప్రదర్శ చేసారు.ఈనిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ,బుర్రకథ,సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

మంత్రాలయంలో ఉచిత వైద్య శిబిరం

మంత్రాలయం,డిసెంబర్ 6,ప్రభాతవార్తః నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని రామచంద్రనగర్‌లో ప్రభుత్వ వైద్యాధికారులు మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.మండల వైద్యాధికారిణి డాక్టర్ భావన,104 మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో ఉచిత షుగరు,బిపి,గర్భవతులకు చెకింగ్ తదితర వైద్యం చేశారు.ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 104లో అన్నిరకాల వైద్యం చేయించుకోవచ్చని డాక్టర్ తెలిపారు.వైద్యులు తెలియజేసే ఉచిత సలహాలు,సూచనలు తప్పకుండా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఏ డిఈఓ పెద్దయ్య,కొండయ్య,ఆశావర్కర్లు రత్నమ్మ,కల్పన,శైలజ,ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో యువతకు అవకాశం ఇవ్వాలి

– తెదేపా యువ నాయకులు సూరం శరణ్‌కుమార్‌రెడ్డి

ఆదోని,డిసెంబరు 6,ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో ఆదోని నియోజకవర్గం నుండి యువతకు అవకాశం కల్పించాలని మంగళవారం తెదేపా జాతీయ జనరల్ సెక్రటరీ నారా లోకేష్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సూరం భాస్కర్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులందరు కలిసి కోరడం జరిగిందని ఆదోని టిడిపి యువ నాయకులు శరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శరణ్‌కుమార్‌రెడ్డి చరవాణి ద్వారా మాట్లాడుతూ తెదేపా కుటుంబ సభ్యులందరు నిత్యం ప్రజల్లో ఉంటూ కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ పటిష్టత కోసం పాటుపడుతూ ఉండాలని,అధిష్టానం పార్టీ కోసం కష్టపడే వారిని ఎన్నడూ మరచిపోదని నారా లోకేష్ బాబు తెలపడం జరిగిందన్నారు. టిడిపి పార్టీలో కార్యకర్తలకు అండగా ఉండే నాయకులకు అధిష్టానం వారు చేస్తున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు గమనిస్తుందని అలాంటి వారికి తప్పకుండ అవకాశం కల్పిస్తుందనన్నారు.నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి ప్రజల్లో ఉండాలని లోకేష్ సూచించినట్లు ఆయన తెలిపారు. ఆదోని నుండి యువతకు అవకాశం కల్పించాలని ఆయన కోరగా మీరు మీపని చేసుకుంటూ పోండి పార్టీని పటిష్టంచేయండి పార్టీకోసం అహర్నిషలు పాటుపడే వారిని అధిష్టానం ఏనాడు మరవదని అలాంటి వారికి తప్పకుండ అవకాశాలు కల్పిస్తామని లోకేష్ తెలిపినట్లు ఆయన అన్నారు. లోకేష్‌బాబును కలిసిన వారిలో శరణ్‌కుమార్‌రెడ్డి సతీమణి భార్గవి వున్నారు.

బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందన

బనగానపల్లె,డిసెంబర్6,ప్రభాతవార్తః గీతా జయంతి సందర్భంగా విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం మంగళవారం అభినందనలు తెలిపారు.పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థులు మహిత,అభిరామ్ భగవద్గీత పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు.వారికి పాఠశాలలో అభినందన కార్య క్రమం నిర్వహించారు.కస్బా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న,తెలుగుపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.ప్రతాప్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పోటీల్లో శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు గెలగని ఓబుళరెడ్డి,ఉపాధ్యాయురాలు కృష్ణవేణిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.8వ అధ్యాయంలోని 20శ్లోకాలను విద్యార్థులు చక్కగా కంఠస్తం చేయడం అభినందనీయమని ఇలాంటి విద్యార్థులకు మరింత చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.తాము విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా అభినందనలు తెలిపే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.దీని వల్ల విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రుల సహకారం పొందే అవకాశం ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యప్రకాష్,సి.కృష్ణయ్య,ఏవీఎస్ శర్మ,షరీఫ్,పుష్పలత,నసీమ్,విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఎస్ఐ,కానిస్టేబుల్ ఉచిత శిక్షణ

పత్తికొండ,డిసెంబర్6,ప్రభాతవార్తః పత్తికొండ నియోజకవర్గ పరిధిలో ఉన్న నిరుద్యోగులకు ఎస్ఐ,కానిస్టేబుల్ ఉద్యోగాలకు పోటీపడుతున్న అభ్యర్థులకు పోచమిరెడ్డి మురళీధర్‌రెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు మురళీధర్‌రెడ్డి తెలిపారు.మంగళవారం స్థానిక పోచమిరెడ్డి కార్యాలయంలో మురళీధర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని యువతి,యువకులకు ఎస్ఐ,కానిస్టేబుల్ ఉద్యోగులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈనెల 9,10,11వ తేదిల్లో పోచమిరెడ్డి కార్యాలయంలో ఉచిత శిక్షణ కొరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.ఈనెల 15వ తేది నుండి జనవరి 18వ తేది వరకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు.ఆసక్తి ఉన్న యువతీ,యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పోచమిరెడ్డి మురళీధర్‌రెడ్డి సేవాదళ్ సిబ్బంది,ఎంపిటిసి అనిత,సరోజ తదితరులు పాల్గొన్నారు.

సమరసత సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కరపత్రాలు,స్టిక్కర్ల ఆవిష్కరణ

బనగానపల్లె,డిసెంబర్6,ప్రభాతవార్తః సమరసత సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఇంటింటి ధర్మప్రచారం నంద్యాల జిల్లా కన్వీనర్ టి.మాధవరెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాలు,స్టిక్కర్ల ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా టి.మాధవరెడ్డి మాట్లాడుతూ సనాతన హిందు ధర్మ పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న సమరసత సేవా ఫౌండేషన్ ఇప్పటి వరకు 12విడతలుగా ఇంటింటి ధర్మ ప్రచారం చేయడం జరిగిందన్నారు.13వ విడత ఈనెల 6వ తేది నుండి 25వ తేది వరకు అన్ని గ్రామాల్లో ధర్మ ప్రచారం చేయాలని ఆయన తెలిపారు.నంద్యాల జిల్లాలో 30 మండలాలు ఆ మండలాలకు సంబంధించి జిల్లాకు సంబంధించిన కార్యకర్తలు పూర్తిగా సమయం కేటాయించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాసులు,టి.జగన్నాథరెడ్డి,జి.బాలేశ్వరరెడ్డి,జి.శంకరయ్య, శివరామిరెడ్డి, నాగమల్లారెడ్డి, ఎస్.యాదగిరి,వై.బాలవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు మేనేజర్‌ను సస్పెండ్ చేయాలి

పత్తికొండ,డిసెంబర్6,ప్రభాతవార్తః పత్తికొండ మండల పరిధిలోని దేవనబండ గ్రామంలో గల కెనరా బ్యాంకు మేనేజర్‌ను సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు పరమేష్,కెపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవనబండ కెనరా బ్యాంకులో కొందరు వినియోగదారులు ఏజెంట్ ద్వారా ప్రతి రోజు కొంత డబ్బును జమ చేసుకునేవారు.కాగా డబ్బు జమ చేసుకునే వినియోగదారులు వారి వారి అకౌంట్లలో బ్యాలెన్స్ చెక్‌చేసుకోవడంతో డబ్బులు జమకాకపోవడంతో సంబంధిత బ్యాంకు మేనేజర్ దృష్టికి తీసుకుపోయిన ఏజెంట్ పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు.ఏజెంట్ పై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న బ్యాంకు మేనేజర్‌కు ఇందులో వాటా ఏమన్నా ఉందా అనే అనుమానాలు కలుగుతున్నాయని వారు ఆరోపించారు.అలాగే ఏజెంట్ పై చర్యలు తీసుకోని బ్యాంకు మేనేజర్‌ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.తక్షణమే వినియోగదారుల డబ్బులను రికవరీ చేయకపోతే అన్ని ప్రజా సంఘాలతో కలిసి రీజనల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

బీసీ సభకు తరలివెళ్లిన వైసీపీ బీసీ నాయకులు

బేతంచెర్ల,డిసెంబర్6,ప్రభాతవార్తః విజయవాడలో వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జయహో బీసీ సభకు మండలం నుండి వైసీపీ బీసీ నాయకులు మంగళవారం తరలివెళ్లారు.ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఇంటి వద్ద నుండి వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన బీసీ నాయకులు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డిల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బస్సులో తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు గూని నాగరాజు,మండల ఉపాధ్యక్షులు రంగస్వామి,పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

– టీడీపీ నాయకులు

బేతంచెర్ల,డిసెంబర్6,ప్రభాతవార్తః రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారం చేపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని బేతంచెర్ల టీడీపీ అనుబంధ సంఘాల నాయకులు ఉన్నం చంద్రశేఖర్,షేక్షావలి చౌదరి,లోకేష్‌గౌడ్,కౌన్సిలర్ రామగోపాల్‌లు అన్నారు.మంగళవారం పట్టణంలోని 15,16వార్డుల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని వారు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పాలన మొదలైన నాటి నుండి కొనసాగుతున్న దాడులు,అరాచకాలను వివరించారు.నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల,డీజిల్,పెట్రోల్ ధరల పెరుగుదల,అక్రమ కేసులు బనాయించడం తీరును చూస్తే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని అనిపిస్తుందని వివరించారు.ఆయా కాలనీల్లోని టీడీపీ నాయకులు బీమారెడ్డి,బుగ్గానిపల్లె రమేష్,రామ్మూర్తి,అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జాబ్ లేదా.. 9న మేళకు రండి

కోవెలకుంట్ల,డిశంబరు 6,ప్రభాతవార్త : డిగ్రీలు, యంఎలు, యంకాంలు చదివి జాబ్ లేకుండా ఇంటి వద్ద ఖళీగా ఉన్నారా ఈనెల 9న అళ్లగడ్డలో నిర్వహించే జాబ్ మేళాకు రావాలని కోవెలకుంట్ల వెలుగు ఎపియం గురుస్వామి కోరారు.మంగళవారము అయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలం నిరుద్యోగ సమస్య చాలా పెరిగిందని దానిని భర్తీ చేయుటకు ఎపియస్‌యస్‌డిసి,యస్‌ఈఈడిఅ అద్వర్యంలో ఈనెల 9వ తేదిన అళ్లగడ్డలోని ప్రభుత్వం డిగ్రీ కాలేజిలో బారీ జాబ్ మేళ నిర్వహిస్తున్నారని చెప్పారు. పది,ఇంటరు డిగ్రీ, డిప్లమో, ఐటిఐ, తదితర కోర్సులు చేసి ఖాళీగా ఉన్నవారికి ఉద్యోగము కల్పించడానికి ఐసిఐసి,బ్యాంక్, అపోలో, ఫార్మసీఅమర్‌రాజా బ్యాటరీస్ సుజాత,ఫైప్సు,గ్రీన్‌టెక్,ఇండస్ట్రీస్ కంపెనీలు ముందుకు రావడము జరిగిందని చెప్పారు. ఈ కంపెనీల ప్రతినిదులు ఈ నెల 9వ తేదిన అళ్లగడ్డలోఇంటర్వూలు చేస్తున్నారని చెప్పారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగులు తమ పూర్తి బయోడేటాతో ఇంటర్వూకు హాజరు అయి జాబ్ కోట్టాలని సూచించారు.

దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గోనెగండ్ల డిశంబరు 6 ప్రభాతవార్త : దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని అక్షయ మండల దివ్యాంగుల సమాఖ్య,సెక్రెట్ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులు దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.గ్రామంలో పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించారు.బస్టాండ్ ప్రాంగణ నందు మానవహారం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇంటి స్థలాలు లేని దివ్యాంగులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు.దివ్యాంగులకు ఫింఛన్‌లకు,పింఛన్‌లు త్వరగా వచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.సెక్రెడ్ డైరెక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. రెండు వీల్‌ఛైర్స్,రెండు కుట్టు మీషన్‌లు అర్హులకు అందజేశారు.ఈకార్యక్రమంలో అక్షయ మండల అధ్యక్షుడు నరసింహులు,వెంకటేశ్వర్లు, రామాంజినేయులు, ఎర్రిస్వామి,రంగేష్,సోమన్న,పెద్దయ్య,నాగశేషమ్మ,సంఘం సభ్యులు,మాజీ సర్పంచ్ రంగముని,ఎఎస్ఐ తిమ్మారెడ్డి,ఎపివో బొజ్జయ్య తదితరలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సయ్యద్ షా హసన్ పీర్‌ఖాద్రి ఉరుసు

వగరూరు(మంత్రాలయం),డిసెంబర్ 6,ప్రభాతవార్తః

మండల పరిధిలోని వగరూరు గ్రామంలో వెలసిన సయ్యద్ షా హసన్ ఖాద్రి ఉరుసు మహోత్సవం మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ ఉత్సవాలను దర్గా పీఠాధిపతి సయ్యద్ షా ఆసిఫ్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఉత్సవాలలో గ్రామ ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో దర్గాను దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఉరుసును పురస్కరించుకొని దర్గాను వివిధ రకాల పట్టువస్త్రాలతో,విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఉరుసు సందర్భంగా బొంబాయి కళాకారులచే నిర్వహించిన ఖవ్వాలి కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో సయ్యద్ జానిపాషా ఖాద్రి,సాయబ్ పాషా ఖాద్రి,సయ్యద్ సాబీర్ సాయబ్ ఖాద్రి,గౌస్ పాషా

స్పందన అర్జీ మేరకు సామూహిక మరుగుదొడ్లు పరిశీలన

గడివేముల, డిశంబర్06, ప్రభాతవార్త ; మండలంలోని చిందుకూరు గ్రామంలో సామూహిక మరుగుదొడ్లను మంగళవారం నాడు జిల్లా పంచాయతీ అధికారి ఎ.శ్రీనివాసులు పరిశీలించారు. స్పందనలో చిందుకూరు గ్రామానికి చెందిన గోగు శ్రీనివాసులు అర్జీ మేరకు సామూహిక మరుగుదొడ్లను పరిశీలించి, వాటిని ఎంత మంది ఉపయోగిస్తున్నారు. ఎంతమందికి మరుగుదొడ్లు ఉన్నాయి, లేని వారి వివరాలు సేకరించి తమ దృష్టికి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శి కరీంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ కాళిక్‌బాషా పాల్గొన్నారు.

వైభవంగా మణికంఠుని మండల పూజ

ఆదోని,డిసెంబరు 6,ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీ అశ్వర్థ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నందు శబరిగిరి మణికంఠుని మండల పూజను మంగళవారం అయ్యప్పస్వామి భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నాగనాథన గురుస్వామి ఆద్వర్యంలో భక్తి నిష్టలతో అయ్యప్ప దీక్షను కార్తీకమాసంలో స్వీకరించిన అయ్యప్ప భక్తులు 41రోజులు పూర్తి చేసుకుని మండల పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారికి వేకువజాము నుండి ప్రత్యేక పూజలు చేసి మద్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు,ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగరాజుగౌడ్,కోశాధికారి మణికంఠ,సభ్యులు నాగేంద్ర,నాగరాజులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామికి విశేష అభిషేకం

కుమారస్వామి పూజలో పాల్గొన్న ఈఓ లవన్న

శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్06,ప్రభాతవార్త : శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కొసం షష్ఠిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాం గణంలోని శ్రీసుబ్ర హ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్ఠి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా)నిర్వహించబడింది.ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, ఈఓ లవన్న లు పాల్గొన్నారు.కాగా కుమారస్వామివారికి పూజలు జరప డం వలన లోక కలా ్యణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరు గుతాయి.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాల ని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామా జిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషే కం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

రజక సంఘం అధ్వర్యంలో ఘనసన్మానం

నంద్యాల హాస్పటల్, డిసెంబరు 6, ప్రభాతవార్తః నూతన జిల్లాగా ఏర్పడిన తరువాత మొట్టమొదటి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడమైంది. ఈకమిటీలో బిసి కమ్యూనిటికి చెందిన నందవరం శ్రీనివాసులును జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్‌కమిటీ సభ్యులుగా జిల్లా కలెక్టరు జిల్లా ఎస్పీలు ఎంపికచేశారు. ఎంపికైన శ్రీనివాసులను రజక సంఘం నాయకులు జూటూరు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో ఘనంగా శాలువతో పూలమాలలతో సన్మానించడం జరిగింది. ఈసందర ్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు రజక సామాజిక వర్గానికి న్యాయంచేశారని కలెక్టరుకు, ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో శ్రీనివా సులు మరిన్ని పదవులు అలంకరించి రజకజాతికి మంచిపేరు తీసుకురావాలని వారు కోరారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నాగరాజు, వై సుబ్రమణ్యం, వేములపాటి రామమద్దిలేటి, సివెంకటేశ్వర్లు,అయుర్వేదం మద్దిలేటి పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధికి భరోసా కల్పించాలి

దేవనకొండ,డిసెంబరు 6,ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధికి భరోసా కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్‌భాషా అన్నారు. మంగళవారం తెర్నేకల్ గ్రామంలో సంఘం జెండా ఆవిష్కరణ కామ్రేడ్ ఈశ్వర్‌రెడ్డి భవన్ దగ్గర జరిగింది. సంఘం సీనియర్ నాయకులు బజారి జెండావిష్కరణ చేశారు. స్థానిక నాయకులు పరమేష్ అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో మహబూబ్ భాషా మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడాల న్నారు. అలాగే ఈ నెల 8న జంగారెడ్డి గూ డెంలో జరిగే రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. ఈ సభకు ఆదివాసి హక్కుల పోరా ట నాయకురాలు బృందా కారత్,వ్యకాస అధ్యక్ష,కార్యదర్శులు కామ్రేడ్ విజయ రాఘవన్,కామ్రేడ్ బి వెంకట్‌లు హాజరవుతా రన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల శ్రీనివాసులు,కెపి రాముడు, తదితరులున్నారు.

వైసిపి పాలనలో సంక్షేమ పథకాలు తప్ప అభివృద్ధి శూన్యం..

దేవనకొండ,డిసెంబరు 6,ప్రభాతవార్త : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడుస్తున్నప్పటికీ వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు తప్ప అభివృద్ధి శూన్యమని ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని కరివేముల, తెర్నేకల్ గ్రామాల్లో మంగళవారం మండల టిడిపి కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి వైసిపి పాలనతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురి ంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలతో ఆమె మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నిత్యావసర సరుకులు,విద్యుత్, బస్ చార్జీలు,విపరీతంగా పెరగడంతో సామాన్య,మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయ బోరుబావులకు మీటర్లు బిగించే కార్యక్రమాన్ని వైసిపి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు టిడిపి పార్టీకి మద్దతు తెలిపి వైసిపి ప్రభుత్వానికి ఓటు ద్వార తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడిగింజల రంగన్న,ఉచ్చిరప్ప, బేతపల్లి సర్పంచ్ మహేశ్వర్‌రె డ్డి,రామారావునాయుడు, మల్లయ్య,మల్లికార్జునగౌడ్,జనార్ధన్‌రెడ్డి, గిడ్డయ్య గౌడ్,బడేసావ్,మలకన్న,ఆకుల వీరేష్,వెంకటస్వామిగౌడ్, పురుషోత్తం గౌడ్,మల్లెపల్లెరంగడు,రాజాసాహెబ్,ెఎద్దయ్య,మస్తాన్,లతీఫ్,నాగేష్,తిమ్మప్ప,రామాంజనేయులు,కాసీమన్న,చిన్నరాముడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

రాయలసీమ గర్జన సినిమా అట్టర్‌ప్లాప్

నందికొట్కూరు,డిసెంబర్ 6,ప్రభాతవార్తః రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి డైరెక్సన్‌లో విడుదల అయిన రాయలసీమ గర్జన సినిమా అట్టర్‌ప్లాప్ అయిందని టి.డి.పి.నాయకులు ఎద్దేవ చేశారు. మంగళవారం టి.డి.పి.నాయకులు డా.బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి పురస్కారించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం స్తానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గుండం రమణారెడ్డి, ఎస్సీ సెల్ ప్రతినిధి జయసూర్య, లీగల్ సెల్ ప్రతినిధి జాకీర్‌హుశ్నేన్ మాట్లాడుతు వైకాపా నాయకులు కర్నూలులో రాయలసీమ గర్జన ఎవరి కోసం ఎందు కోసం పెట్టారో వైకాపా నాయకులు తెలపాలని, ఒక వైపు సుప్రీంకోర్టు లో అమరావతిలోనే న్యాయ రాజధాని ఉంటుందని ప్రకటించి, న్యాయ రాజధాని కర్నూలులో పెట్టాలని సీమ ప్రజలను మభ్యపెట్టేందుకు సీమ గర్జన పెట్టి ప్రజలలో జగన్ ప్రభుత్వం అయోమయం సృష్టిందన్నారు. అసలు అంధోళన చేయాల్సింది ప్రతిపక్షమా లేక అధికార పక్షమా వైకాపా మంత్రులు తెలపాలని, జగన్ అధికారం చేపట్టి మూడున్నర ఏళ్ళు అవుతున్న సీమ అభివృద్ధికి ఏమి చేశారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సీమ గర్జన కేవలం చంద్రబాబును తిట్టేందుకే నిర్వహించారన్నారు. తెలుగుదేశం హాయాంలో చంద్రబాబు రాయలసీమలో కర్నూలుకు ఏర్‌ఫోర్టు, ఇండియాలోనే అతి పెద్ద సోలార్ ప్రాజెక్టు, అనంతపురంలో కియా కార్ల కంపెనీని ఏర్పాటు చేశారని, రాయలసీమ ద్రోహి చంద్రబాబు కాదు వై.యస్.జగన్‌మోహాన్‌రె డ్డి అని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, సర్పంచులు గ్రామిభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పనులు చేశారని వారికి ప్రభుత్వం నిధులు ఇవ్వక పోవడంతో వారి భాధలు వర్ణణాతీతమని, ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను వైకాపా నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి.నాయకులు వేణుగోపాల్, బాస్కర్‌రెడ్డి, నిమ్మకాయల చిన్నరాజు, కళాకర్, తెలుగుయువత నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

రాయలసీమ గర్జనలో దయ్యాలు వేదాలు వల్లించింది

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

కర్నూలు విద్య, డిసెంబరు 6, ప్రభాతవార్తః రాయలసీమ గర్జన స్కూల్ పిల్లల గర్జన అని అలోచించాలని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కో-కన్వీనర్ కపిలేశ్వరయ్య అన్నారు. 2018లో రాయలసీమ డిక్లరేషన్ ప్రకటించాం చిత్తశుద్ధి వుంటే కర్నూలులో హైకోర్టు పెట్టకుండా అమరావతిలోనే హైకోర్టు అభివృద్ధికి రూ.25 కోట్లు ఎందుకిచ్చారు. ఎందుకు అసెంబ్లీలో పెట్టలేదు, విభజించడానికే తప్ప చిత్తశుద్ధిలేదు. ఉమ్మడి కర్నూలులో ఉన్న అన్ని నంద్యాల జిల్లాకు తరలాయి. కేంద్ర నిధులతో వేసిన రోడ్లను తమవిగా చెప్పుకోవడానికి మంత్రికి సిగ్గు అనిపించడం లేదా, నాడు తెలుగుదేశం, నేడు వైసీపీ రాయలసీమకు ద్రోహం చేశాయి. ప్రజా వ్యతిరేకక ఎక్కువగా ఉంది, రానున్న రోజుల్లో వైసీప గల్లంతు. దీన్ని కప్పిపుచ్చుకునేందుకే గర్జనలు పెట్టారు. ఆర్థికమ ంత్రి పిట్టకథలు, కబు ర్లు తప్పా అభివృద్ధి చేసిందేమిల లేదు. కరూ ్నలు జిల్లా సాగునీటి ప్రాజె క్టులపైన గండ్రేవులపై ఎందుకు దృష్టిపెట్టడం లేదు, వేదవతిపై నిర్లక్ష్యం ఎందుకు, మంత్రి జయరాం కొన్న భూములు సస్యశ్యామలం అవుతాయి. పేకాటపై పెట్టిన దృష్టి సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి లేదు. రానున్న రోజుల్లో కర్నూలు జిల్లాలో నీటికోసం ఘర్షణలు తప్పవు. చిత్తశుద్ధి వుంటే హైకోర్టును తరలించండి అన్ని మండిపడ్డారు. సమావేశంలో బిజెపి నాయకులు కాలింగి నరసింహా వర్మ, ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరి రాఘవేంద్ర, కాశీవిశ్వనాద్,ఎస్సీ మోర్చనాయకులుశ్రీనివాస్ పాల్గొన్నారు.

జయహో బిసికి తరలివెళ్లిన వైసిపి నాయకులు

దేవనకొండ,డిసెంబరు 6,ప్రభాతవార్త : నేడు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే వైసిపి పార్టీ జయహో బిసి వెనుకబడిన కులాలే వెన్నముక మహా సభ కార్యక్రమానికి మండలం నుండి ప్రజాప్రతినిధులు,వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. దేవనకొండ టర్నింగ్ దగ్గర జయహో బిసి కార్యక్రమానికి మండలం నుండి విజయవాడకు బయలుదేరిన ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు వెళ్లిన సందర్భంగా జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,ఎంపిపి భర్త లుముంబాలు జెండా ఊపి జయహో బిసి భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎల్లప్పుడు బిసిలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మీనిగ కృష్ణ,రామాంజనేయులు,ఎల్కే శ్రీనివాసులు,రాఘవేంద్ర,తిరుమలేష్,రాముడు, భాస్కర్ పాల్గొన్నారు.

శనగలబసవన్న స్వామివారికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్06,ప్రభాతవార్త : లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శ నగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నింప్రహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవరాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వంస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధ జలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడంజరిగింది.చివరగాస్వామికినివేదన సమర్పించబడింది.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ఆస్పరి,డిసెంబరు 6,ప్రభాతవార్త : ఏలూరులో జంగారెడ్డిగూడెంలో ఈనెల 8,9,10వ తేదీల్లో జరిగే ఏపి వ్యవసాయ కార్మిక సంఘం 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏపి వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సుందరయ్య భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి కూలీలు ఎదుర్కొ ంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ మహాసభలను ప్రజలు కార్మిక సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల న్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 200రోజుల పనిదినాలు పెంచి రోజువారి వేతనం రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథులుగా వ్యకాస ఆల్‌ఇండియా అధ్యక్ష,కార్యదర్శులు విజయ రాఘవన్,వెంకట్,మాజీ రాజ్యసభ సభ్యుల బృందాకరత్,రైతుసంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు హారవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యకాస కార్మికులు,ఉపాధి కూలీలు,ప్రజలు పాల్గొన్నారు.

ఆర్‌డిఎస్ కుడికాలువను 8టిఎంసిల సామర్థ్యంతో నిర్మించాలి

ఆదోని రూరల్,డిసెంబరు 6,ప్రభాతవార్త : ఆర్‌డిఎస్ కుడికాలువను 8టిఎంసిల సామర్థ్యంతో నిర్మించాలని రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ (ఆర్‌సిసి) ఎమ్మిగనూరు డివిజన్ నాయకులు మహేంద్ర,ఏనుగుబాల రాజు,పాండు,బద్రిలు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్‌సిసి ఆద్వర్యంలో ఎమ్మిగనూరు నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు బైక్‌యాత్ర చేపట్టారు. ముందుగా ఎమ్మిగనూరులో అంబేద్కర్ సర్కిల్‌లో యాత్రను ఎమ్మిగనూరు జెఏసి నాయకులు కామలే గణేష్,బతుకన్న,హనీఫ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన కర్నూలు పశ్చిమ ప్రాంతానికి వరదాయినిగా ఉన్న ఆర్‌డిఎస్ కుడికాలువను 8టిఎంసిల పూర్తిసామర్థ్యంతో నిర్మించాలని కోరుతూ ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ యాత్ర చేస్తున్నామన్నారు. ఈ నిరసన యాత్రలో సంఘీభావంగా ఏపి రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహయ్య పాల్గొని మాట్లాడుతూ కరువు,వలస ఆగాలంటే ప్రాజెక్టుల నిర్మాణమే శరణ్యమన్నారు. ఆర్‌సిసి రాష్ట్ర నాయకులు ప్రతాప్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా ఆర్‌సిసి తాగు,సాగునీటి కోసం అందరిని కలుపుకుని ఉద్యమాలు చేస్తుందన్నారు. ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ స్వార్థ రాజకీయ తప్పుడు నిర్ణయాల వలన ఇక్కడ కరువు,వలస వెనుకబాటుతనం ఉందన్నారు. ఈ పరిస్థితి పోవాలంటే పోరాడాలన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిసి నాయకులు రవివర్మ,అనిల్,రామాంజి,ఎస్‌వివిఎస్ నాయకులు నవీన్,వీర,మహేష్,ఏఐఎఫ్‌టియు నాయకులు గంగన్న తదితరులు పాల్గొన్నారు.

బిసి గర్జనకు బయలుదేరిన చిప్పగిరి మండల బిసి నాయకులు

చిప్పగిరి,డిసెంబరు 6,ప్రభాతవార్త : విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో బుధవారం జరుగనున్న బిసి మహాగర్జనకు చిప్పగిరి మండలం నుండి మంగళవారం బస్సులో బిసి ప్రజాప్రతినిధులు, నాయకులు బయలుదేరారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు చిప్పగిరి మండల వైసిపి కన్వినర్ గుమ్మనూరు నారాయణ సహకారంతో మండలం నుండి విజయవాడలో జరిగే బిసి గర్జనకు బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి నరసింహులు,ఎంపిటిసిలు సుంకన్న,భీమలింగ,వైసిపి నాయకులు రాజన్న, బాలకృష్ణలు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు పెద్దపీఠ వేస్తున్నారన్నారు. 75సం॥ల స్వతంత్ర్య భారతదేశంలో చాలా రాష్ట్రాలు ఉన్నాయని వాటిని చాలామంది ముఖ్యమంత్రులు పరిపాలన చేశారన్నారు. కానీ సామాజిక న్యాయం ఏ ఒక్క ముఖ్యమంత్రికి సాధ్యపడలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సిఎం జగన్ ఆద్వర్యంలో బిసిలకు సామాజిక న్యాయం జరుగుతుందని కొనియాడారు. బుధవారం జరిగే బిసి మహా గర్జనకు 82వేల మంది ప్రజాప్రతినిధులు ఒకే ప్రాంతంలో కలిసి జయహో బిసి-జయహో జగనన్న అనే నినాదంతో బిసి గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బలహీన వర్గాలకు ఒక బలమైన నాయకుడు ఉన్నాడని తమకు ధైర్యం వచ్చిందన్నారు. మహాత్మ జ్యోతిరావుపూలే ఆలోచనలను ఆచరణలో అమలు చేసిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

సీమగర్జన కాదు..వైసిపి గర్జన..!

– టిడిపి మండల కన్వినర్ వీరన్నగౌడ్

హొళగుంద,డిసెంబరు 6,ప్రభాతవార్త : కర్నూలులో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5న చేపట్టిన సీమగర్జన కార్యక్రమం సీమగర్జన కాదు..వైసిపి గర్జన..అని టిడిపి మండల కన్వినర్ వీరన్నగౌడ్, మాజీ ఎంపిపి తనయుడు ఎర్రిస్వామి,ఎండి హుల్లి సర్పంచ్ సుధాకర్,ఐటిడిపి నాగేంద్ర,గోవిందు,శివన్న,టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు మల్లికార్జున,బుడగ జంగాల రామాంజిలు ఆరోపించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ వైసిపి పార్టీ గత మూడున్నరేళ్లుగా సీమ ప్రజలపై లేని ప్రేమ ఇప్పుడెందుకు వచ్చిందని ప్రశ్నించారు. మీరు సీమ ప్రజల కోసం ఏ ఒక్క ప్రాజెక్టు కట్టినారా..ఇండస్ట్రీలు తెచ్చినారా..లేదా వచ్చిన వాటిని కాపాడుకున్నారా..మీరేమి అభివృద్ధి చేశారో మీకే తెలియాలని విమర్శించారు. మీకు అభివృద్ధి చేయడం చేతకాక ప్రాంతాల మద్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సీమనుండి ఎంతోమంది ప్రజలు వలస పోతున్నారని వలసలు నివారించి కూలీలకు గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పించాలన్నారు. వైసిపి పార్టీ అధికారంలో ఉందో..ప్రతిపక్షంలో ఉందో..మాకేం అర్థం కావడం లేదన్నారు. సీమ ప్రజలపై ప్రేమ ఉంటే కియా మోటర్స్ లాంటి ఇంకొక సంస్థను తీసుకొచ్చి చూపించాలన్నారు. రానున్న 2024ఎన్నికల్లో వైకాపా పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

పోటాపోటీగా వేలంపాటలు

– రూ.7,11,658లకు వేలంపాట 68వాహనాలు దక్కించుకున్న పాటదారులు

ఆలూరు,డిసెంబరు 6,ప్రభాతవార్త : ఆలూరు మండల పరిధిలో అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన ద్విచక్ర,మూడు,నాలుగు చక్రాల వాహనాలకు నిర్వహించిన వేలంపాటలు పోటాపోటీగా సాగాయి. మంగళవారం సెబ్ సిఐ వెంకట్ ఆద్వర్యంలో వేలంపాటను నిర్వహించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ వేలంపాటలో సుమారు 68వాహనాలకు గాను రూ.7,11,658లకు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఇందులో బిడ్ అమౌంట్ రూపంలో రూ.6,03,100లు ఇందుకు గాను జిఎస్‌టి రూ.1,08,558లు కాగా 68వాహనాలను వేలంపాటదారులు వేలంపాట పాడి దక్కించుకున్నట్లు సిఐ వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి డుమ్మాకొట్టిన ప్రజాప్రతినిధులు..!

:– సమావేశంలో ఫోన్‌లో చాటింగ్ చేస్తున్న అధికారులు..

హాలహర్వి,డిసెంబరు 6,ప్రభాతవార్త : మండల కేంద్రమైన హాలహర్విలో మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం ఎంపిడిఓ ఆంటోని,ముఖ్య అధ్యక్షురాలు,ఎంపిపి నెట్టెకంటమ్మ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు డుమ్మాకొట్టారు. మరికొంత మంది ప్రజాప్రతినిధులు సమావేశంలో ఫోన్‌లో చాటింగ్ చేయడంతో తూతూ మంత్రంగా సమావేశం జరిగింది. ఈ సమావేశం ముఖ్యఉద్దేశ్యం గ్రామ అభివృద్ధికి సంబంధించిన అధికారులు,ప్రజాప్రతినిధులు మద్య జరగాల్సిన సమావేశాలు తూతూ మంత్రంగా జరిగాయని గ్రామ అభివృద్ధికి తోడ్పడాల్సిన ప్రజాప్రతినిధులు అధికారులు లేనప్పుడు ఇలాంటి సమావేశాలు అవసరమా అని పలువురు వాపోయారు. కావున ఇలాంటి సమావేశాలు జరుపకూడదని మండిపడ్డారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విధ్యార్థుల ఎంపిక

మంత్రాలయం, డిసెంబర్ 6, ప్రభాతవార్త : నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని పరిమళ పాఠశాల విధ్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ సురేష్,ఏఓ ఈరన్నలు మంగళవారం విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నంద్యాల్లో జరిగిన అండర్-14 క్రీడా పోటీల్లో విధ్యార్థులు ప్రతిభ కనబరచినట్లు చెప్పారు. అండర్-14 త్రోబాల్ పోటీల్లో జ్ఞానప్రభ,నవీన్‌కుమార్,అండర్-17 త్రోబాల్ పోటీల్లో హరిత,అండర్-14 బాల్ బ్యాడ్మింటన్‌లో జ్ఞానప్రజ్ఞ,అండర్-17 బాల్ బ్యాడ్మింటన్‌లో నందు,సుహాసిని,మణితేజ గెలుపొందినట్లు తెలిపారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ,హెచ్‌ఎం చంద్రశేఖర్ అభినందించారు.పిఈటి వెంకటేష్,ట్యూటర్ హనుమేష్‌లను కూడాఅభినందించారు.

గర్భిణీలను గుర్తించి వారికి వైద్యసేవలు అందించాలి - వైధ్యాధికారి మోహన్

వార్తకు స్పందన - స్పందించిన విద్యుత్ అధికారులు

బిల్లులను తనిఖీ చేస్తున్న విద్యుత్ ఏఈ రామసుబ్రహ్మణ్యం

చల్లని పానీయాలషాపుల విద్యుత్

దొర్నిపాడు,డిసెంబర్6,ప్రభాతవార్త: ఎట్టకేలకు ఏఈ ఆదేశాలకు మేరకు స్పందించిన విద్యుత్ సిబ్బంది సోమవారం రోజున వార్త పత్రికలో ప్రచురితమైన విద్యుత్ చౌర్యం అనే శీర్షికన వెలువడిన విషయం పాఠకులకు విదితమే.కాగా ఎట్టకేలకు విద్యుత్ ఏఈ రామసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండల పరిధిలో గ్రామాలలో ఉన్న చల్లని పానీయాల షాపులను అంతేకాకుండా మినరల్ వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయడం జరిగిందని తనిఖీలో భాగంగా అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తున్నారని అనుమానస్పదంగా గుర్తించడం జరిగిందని నేటి నుండి బీ అలర్ట్‌గా ఉంటూ ఎక్కడ కూడా అక్రమ విద్యుత్ వినియోగం జరగకుండా అసిస్టెంట్ ఇంజనీర్ రామసుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని లైన్‌మెన్ నాగన్న.అసిస్టెంట్ లైన్‌మెన్ నాగయ్య అలాగే జేఎల్ఎంలు కూడా పాల్గొని అక్రమ విద్యుత్ వినియోగదారుల షాపులను తనిఖీ చేసినట్లు వారు తెలిపారు.

ఎరువుల డీలర్లతో ఏడిఏ సమీక్ష సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఏడిఏ

వెలుగోడు,డిసెంబర్ 6,ప్రభాతవార్త: స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎరువుల డీలర్లతో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయులు సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏడిఏ మాట్లాడుతు డీలర్లు తమ షాపు నందు లైసెన్స్‌ను ఎల్లప్పుడు అందుబాటులో ఉంచాలి, అలాగే స్టాక్ రిజిష్టర్లు, బిల్ బుక్స్ ఎప్పటికప్పుడు సర్టిఫై చేయించుకోవాలి, ఎరువుల డీలర్లు ఫారం-ఓ ఉన్న ఎరువులను మాత్రమే విక్రయించాలి, ఫారం-ఓలో అన్ని వివరాలు సక్రమంగా ఉండేలా చూచుకోవాలి, ఫెస్టిసైడ్స్ డీలర్లు ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్ ఉన్న పెస్టీసైడ్స్ మాత్రమే అమ్మాలి, ప్రతి నెల 5వ తేదీలోపు స్టాక్ స్టేట్‌మెంట్స్ ను మండల ఏఓకు సబ్మిట్ చేయాలి, డీలర్లు ఈ పాస్ మిషెన్ ద్వారానే అమ్మకాలు చేయాలని సూచించారు. ఎవరైన నిభంధనలకు విర్దుదంగా దుకాణాలు నడిపితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి శ్రీమతి కె.సునీత, డీలర్లు పాల్గొన్నారు.

రాజ్యాంగ సంస్కరణకర్త అంబేద్కర్ వర్ధంతికి నివాళ్లు

నంద్యాల క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్తః ప్రపంచ మేధావి సంస్కరణ కర్త, న్యాయశాస్త్రవేత్త డా.బిఆర్ అంబేద్కర్ అని నంద్యాల శాసన సభ్యుడు రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బొమ్మలసత్రం కూడలిలోని డా.బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురష్కరించుకొని విగ్రహానికి నివాళ్లు అర్పించారు. అంటరానితనం, కులని ర్మూలన కోసం ఎంతో కృషిచేసిన మహానుభావుడు అన్నారు. రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా మంత్రివర్గ సభ్యునిగా విశేష ంగా శ్రమించి మనదేశానికి గొప్పరాజ్యాంగాన్ని రచించిన కర్త అని ఆయన శేషజీవితంలో ప్రాముఖ్యమైనఘట్టమని కొని యాడారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యమైన మనదేశానికి రాజ్యాంగాన్ని అందించి మహానుభావుడని కొనియాడారు. ఈకార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, కౌన్సిలర్ చంద్రశేఖర్, రాష్ట్ర దృశ్యకలల డైరెక్టరు సునీత అమృతరాజ్, అమృతరాజు, పెద్దిరెడ్డి మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బావిలో గుర్తు తెలియని శవం లభ్యం

నందికొట్కూరు,డిసెంబర్ 6,ప్రభాతవార్త: బ్రాహ్మణకొట్కూరు పోలీస్టేషన్ పరిధిలోని 10.బొల్లవరం గ్రామ సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో గుర్తు తెలియని శవం లభ్యమైనట్లుగా పోలీసులు తెలిపారు. మంగళవారం చింతలపల్లి భూపాల్‌రెడ్డి అనే తన పత్తి పొలానికి నీరు వదిలేందుకు ఉదయం 11 గంటలకు బావి వద్దకు వెళ్ళగా అక్కడ శవం కనిపించడంతో పోలీసులకు సమాచారం అంధించాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోష్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున న్నట్లుగా పోలీసులు తెలిపారు.

ఓటు హక్కు వజ్రాయుధం

- డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున స్వామి

ఆలూరు,డిసెంబరు 6,ప్రభాతవార్త : ఓటు హక్కు వజ్రాయుధమని డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున స్వామి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు నమోదుపై సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ 18సం॥లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీదేవికి అడుగడుగున అపూర్వ ఆదరణ

వెల్దుర్తి,డిసెంబర్6,ప్రభాతవార్త : మండలంలోని క్రిష్ణాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత ్వం కార్యక్రమంలో పాల్గొన్న పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది.తమ అభిమాన నేత దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి సతీమణి ఎమ్మెల్యే శ్రీదేవి తమ ఇంటికి వస్తున్నట్లుగా మహిళలు పూలమాలలో ముంచెత్తారు.కలుగోట్ల జనార్ధన ్‌రెడ్డి,గ్రామసర్పంచ్ లక్ష్మీదేవి,డీలర్ మహేశ్వరరెడ్డి,నాయకులు దేవేంద్ర,యల్లస్వామితో పాటు వైకాపా కార్యకర్తలు భారీ ఎత్తున పూలు,మేళతాళాలతో బాణసంచా కాల్చి స్వాగతం పలికారు.గ్రామంలోని గడపగడపకు ఎమ్మెల్యే శ్రీదేవి తిరుగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న) అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమపథకాల గురించి వివరించారు.సంక్షేమపథకాల కరప త్రాలను లబ్దిదారులకు ఆమె అందించారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ఎన్నికల వేళ జగనన్న ప్రజలకు ఇచ్చిన హామీ లన్నీ అమలు చేస్తున్నారన్నారు.వికేంద్రీకరణకు మద్దతుగా,కర్నూలును న్యాయరాజధాని చేయాలని తలంచిన రాయలసీమ గర్జనకు పత్తికొండ నియోజకవర్గం నుంచి భారీగా తరలిన వైకాపా శ్రేణులకు, ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,కలుగోట్ల జనార్ధన్‌రెడ్డి, గ్రామసర్పంచ్ లక్ష్మీదేవి, డీలర్ మహేశ్వరరెడ్డి,నాయకులు దేవేంద్ర,యల్లస్వామి, రామళ్లకోట రాధాక్రిష్ణారెడ్డి,జి. యస్.ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.**కలుగోట్ల గ్రామంలో**

ఎమ్మెల్యేకి గజమాలతో స్వాగతం పలుకుతున్న కలుగోట్ల జనార్ధన్‌రెడ్డితో మహేశ్వరరెడ్డి

రూ.83.79లక్షలతో చేపట్టిన ఇంటింటి కొళాయి పథకాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ప్రారంభించారు. ముం దుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్ .అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామ వైకాపా నాయకులతో కలిసి అంబే ద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు.అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ఆయన ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మం డల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,వైకాపా గ్రామనాయకులు కలుగోట్ల జనార్ధన్‌రెడ్డి,నాయకులు నాగిరెడ్డి,వెంకటేశ్వర్లు,రామాంజనేయులు, సురేష్,అభిమన్యు డు,ప్రభాకర్,బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఅధికారి పాఠశాలల పర్యవేక్షణకే ప్రాధాన్యత ఇవ్వాలి

-నేను విజిటింగ్‌కు వచ్చినప్పుడు ప్రోటోకాల్ అవసరం లేదు

- నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర విద్యాశాఖ అధిపతి ప్రవీణ్ ప్రకాష్

నంద్యాల విద్య, డిసెంబరు 6, ప్రభాతవార్తః రాష్ట్రంలో విద్యాశాఖ పటిష్టతకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అందుకు అధికారులు విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. ఈమేరకు ఉత్తర్వులు మెమోనం.6657758/జనరల్/2022-1 మేరకు అదేశాలు అన్నిజిల్లాల అర్జేడిలకు, డిఇఓలకు జారీచేశారు. ఈమేరకు ప్రతిపాఠశాల ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేయాలని రెసిడెన్షియల్ స్కూల్స్ 4 తరువాత కూడ విజిట్ చేయాలని సూచించారు. ప్రతిప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల్లో అధికారులు అధికారులు అకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. టీచర్లకు శిక్షణాతరగతులు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక, ప్రస్తుతం

పరీక్షలు జరిగే ఎఫ్ఎ1, ఎస్ఎ1 టెస్టులకు అప్రమత్తంగా వ్యవహా రించాలని సూచించారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ప్రతిపాఠశాల ప్రగతి నివేదికను పరిశీలిస్తానని నేను విజిటింగ్‌కు వచ్చిన జిల్లా కార్యాలయాల వద్ద అతిథిగృహాల వద్ద ప్రోటోకాల్ ఉండనవసరం లేదని ఆ సమయంల పాఠశాల విజిటింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. తనకోసం సాదా ఆహారాన్ని మాత్రమే ప్రొవైడ్ చేయాలని మెను కూడ ఉత్తర్వులో పేర్కొటు డిఇఓ అర్జేడిలను అదేశిస్తు ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు మెనులో ఉదయం 6 గంటలకు టీతో కూడిన క్రాక్‌జాక్ బిస్కెట్లు, 8 గంటలకు ఇండ్లీ, లేదా దోశ, మధ్యాహ్ నం 1.30 చపాతి లేదా పుల్కాతో కూడిన వెజిటబుల్ కర్రి, ఈవినింగ్ 5 గంటలకు టీ బిస్కెట్లతో 8.30 గంటలకు పుల్కా లేదా చపాతి వెజిటబుల్ కర్రితో పాటు ఒకగ్లాస్ పాలు మాత్రమే చేయాలన్నారు. అధికారులు అత్తుత్సాహంతో డ్రైఫ్రుట్స్, పండ్లు, జ్యూస్‌లు, నాన్‌వెజ్ వంటి వాటిని అదనంగా సమకూర్చ తగదన్నారు. ఎక్కడైనా రెసిడెన్షియల్ పాఠశాలలో, గవర్నమెంటు హాస్టల్, ప్రభుత్వ అతిథిగృహాలుం డాలన్నారు. ఈనిబందనలు తూచతప్పకుండా అమలుచేయాలని వారు అదేశించారు.

సంక్షేమ పథకాల ప్రధాత జగనన్న - తెదేపా మ్యానిఫెస్టో మోసం

సంక్షేమ పథకాల బ్రోచర్‌లోని అంశాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

నంద్యాల క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్తః సంక్షేమ పథకాల ప్రధాత, విద్యాదాత, ఆరోగ్యశ్రీదాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని, ప్రజలగుండెల్లో నిలిచిన మహా అధినాయకుడని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నడిగడ్డ మూడవవార్డు 66వ రోజు గడప గడప మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ప్రజలు సమస్యలను ముందుంచారు. అక్కడికక్కడే అధికారులతో సమస్యలను పరిస్కరించడం జరిగింది. ముందుగా ఆవార్డు ప్రజలు ఆయన స్వాగతం పలికారు. జగన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషాన్ని వెల్లబుచ్చుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏముఖ్యమంత్రి అందించని విధంగా నేరుగా ప్రజల ముందుకు చేరుతున్నాయన్నారు. గత తెదేపా పాలకులు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ప్రజలను మోసం చేసేందుకే అన్నారు. ఏఒక్క హామిని అమలుచేసిన పాపాన లేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ప్రజలకే నేరుగా అందించడం జరుగుతుందని 1వ తేదిన పెన్షన్‌గా ఇంటి గడపకు వెళ్లి మరి తలుపుతట్టి ప్రజలకు పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. పథకాలను చూసి తప్పుడు దుష్ప్రచారాలు చేస్తున్నారని అరోపించారు. రాయలసీమలో తెదేపా నాయకులు సీమ దోహ్రులుగా ఉండిపోయారని కరూ న్నలు రాజధానికి అడ్డుపడుతూ మోసం మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, కమిషనర్ రవిచ ంద్రారెడ్డి, వైసీపీ నాయకులు రహేమాన్, కౌన్సిలరు చంద్రశేఖర్, ఇంతియాజ్, జిబ్ సికిందర్, కుద్దూస్, అన్వర్, ఇసాక్, వైసీపీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీలు కో-అప్సన్‌సభ్యులు పాల్గొనా న్నారు.

దొంగతనాల నివారణకు పోలీస్ హెచ్చరికలు - రాత్రి సమయాల్లో గస్తీ ముమ్మరం

డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి

నంద్యాల క్రైం, డిసెంబరు 6, ప్రభాతవార్తః నంద్యాల సబ్‌డివిజన్ పరిధిలోని దొంగతనాల నివారణకు పోలీసులు సహకరించాలని. నిబంధనలు పాటిస్తు తోడ్పడాలని నంద్యాల సబ్‌డివిజన్ అధికారి మహేశ్వర్‌రెడ్డి సూచించారు. ప్రతిఒక్కరు వారి ఇంటివద్ద విలువైన వస్తువులు, నగదు, బంగారం అవసరమైనంత మేరకే ఇంట్లో పెట్టుకోవాలని అవసరం లేనిచో బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవడం ఉత్తమైన పద్ధతి అని సూచించారు. బీరువాలకు తాళాలు వేసి తరువాత తాళాలను బీరుపైన గానీ, గోదలకు కానీ తగిలించడం చేయరాదన్నారు. బయటకు వెళ్లినప్పుడు, ఊర్లకు వెళ్లినప్పుడు ఇంట్లో బయటిలైటు వేసి ఉంచండి, ఇంటిముందు తలుపులకు సెంటర్‌లాక్ వేయాలి. ఇళ్ళకు నాసిరకం తాళాలు వాడవద్దని కర్టర్స్ వేయాలని తెలిపారు. ఏదైనా ఊర్లకు వెళ్లినప్పుడు సంబంధించిన పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి. పోలీస్ నిఘాబీట్‌లో ఆ ప్రదేశాల్లో గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం. మహిళలు వాకింగ్ వెళ్లెటప్పుడు ఇంటిముందు ముగ్గులు వేసేటప్పుడు మేడలోని బంగారు అభరణాలు కనిపించకుండా జాగ్రత్త వహించాలి. ఇంటికి నలువైపులా సిసి కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకోండి బివిఆర్, ఎన్‌విఆర్‌ను రహస్య ప్రదేశాల్లో భద్రపరుచుకొని మొబైల్‌యాప్ ద్వారా సిసి కెమెరాల దృశ్యాలను ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుంది. బస్సుప్రయాణంలో అపరిత వ్యక్తులు ఉంటారు. వారిచ్చిన తినబండారాలు తీసుకోవద్దని సూచించారు. రద్దీ ఉన్నప్రదేశాల్లో, బస్సులు ఎక్కెటప్పుడు సెల్‌ఫోన్లు జాగ్రత్తగా పెట్టుకొండి. కాలనీల్లో అనుమాన వ్యక్తులు తిరిగితే వెంటనే 100 నంబరుకు కాల్‌చేయండి, అపరిత వ్యక్తుల ద్వారా ఎటిఎం లావాదేవిలను చేయించరాదు. టూవీలర్స్‌ను, వాహనాలను ఇంటిఅవరణలో పార్కింగ్ చేసుకోవాలి. నంద్యాల పట్టణంలో ప్రతిరోజు రాత్రి సమయాల్లో పటిష్టమైన గస్తీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దొంగతనాల నియంత్రణ కోసం సంబంధిత పోలీస్ అధికారులకు అధికారుల నంబర్లు కమాండ్ కంట్రోల్ సిఐ 9121001090, వన్‌టౌన్ సిఐ 921001086, టూటౌన్ సిఐ 9121101087, త్రీటౌన్ 9121101088, తాలూక సిఐ 9121001092లకు సంప్రదించాలని కోరారు.

రైతుల భూములను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్

భూములను పరిశీలిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

మాధవరం(మంత్రాలయం),డిసెంబర్ 6,ప్రభాతవార్త: మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఆర్‌డిఎస్ కుడికాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతుల భూములను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మంగళవారం పరిశీలించారు.ఈ భూములలో ఏఏ రకాల పంటలు సాగుచేశారో వివరాలు సేకరించారు.గ్రామంలో సుమారు 56 స.నంలలో 70 ఎకరముల రైతుల భూములు కోల్పోతున్నట్లు గుర్తించారు.ప్రభుత్వం తరుపున రైతులకు ఎంత పరిహారం అందించాలో ప్రభుత్వానికి నివేదిస్తామని ఆమె తెలిపారు.రైతులందరూ ఆర్‌డిఎస్ కుడికాలువ నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఆర్‌డిఎస్‌కుడికాలువ నిర్మాణం పూర్తి అయితే రైతులు సస్యశ్యామలంగా పంటలు పండించుకోవచ్చని తెలిపారు.వీరివెంట సర్వేయర్ నాగరాజు,ఏఈ బాలునాయక్,విఆర్ఓ సాయినవ్య తదితరులు ఉన్నారు.

రాయలసీమను అభివృద్ధి చేయండి

-రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు -టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి

పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

మంత్రాలయం,డిసెంబర్ 6,ప్రభాతవార్త:రాయలసీమలో హైకోర్టు పెట్టడం కాదు ముందు రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.మంగళవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూమంత్రులకు,ఎంఎల్‌ఏలకు రాయలసీమ ప్రాంతం ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అంటూ ప్రశ్నించారు.మూడున్నర సంవత్సరాలుగా ఏమి చేశారంటూ నిలదీశారు.కర్నూలులోని ఎస్‌టిబిసి కాలేజి గ్రౌండ్‌లో జరిగిన రాయలసీమ గర్జన సభ పూర్తిగా విఫలమయ్యిందని పేర్కొన్నారు.టిడిపి అధ్యక్షులు చంద్రబాబు పర్యటన విజయవంతం కావడంతో వైసిపి పార్టీవారు గర్జన సభ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.చంద్రబాబునాయుడిని విమర్శిస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.151 మంది ఎంఎల్‌ఏలు,23 మంది ఎంపిలు ఉండి రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని చెప్పారు.స్కూల్ పిల్లలు,పొదుపు మహిళలు,అంగన్‌వాడి,ఆశావర్కర్లతో సభ పెట్టడం కాదు రాష్ట్రాన్ని ముందుగా అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు.గ్రామ సర్పంచ్‌లకు నిధులిచ్చి అభివృద్ధి చేయలేరు కాని మూడు రాజధానులు,రాయలసీమ గర్జన పేర్లతో సభలు పెట్టడం తదితర అంశాలతో అమాయక ప్రజలతో ఆడుకుంటే త్వరలో మీకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,జిల్లా కార్యదర్శి సత్యనారాయణరెడ్డి,చావడి వెంకటేష్,విజయరామిరెడ్డి,మాధవరం కృష్ణమోహన్‌రెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డి,సుంకప్ప,యోబు,ఎంపిటిసి నక్కివెంకటేష్,వట్టెప్పనరసింహులు,మేకల నరసింహులు పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూహక్కు భూరక్షణ శాశ్వత పత్రాల పంపిణి

గడప గడప కార్య క్రమంలో మనప్రభుత్వంలో ఎమ్మెల్యే

నంద్యాల, డిసెంబరు 6, ప్రభాతవార్తః గోస్పాడు మండలం నెహ్రూనగర్ గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షణ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి చేతుల మీదుగా 327 మందికి గాను 197 మందికి చేతుల మీదుగా శాశ్వత భూ పట్టాలను అందజేయడం జరిగింది. మంగళవారం శిల్పా నెహ్రూనగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్న వైనంపై అడిగి తెలుసుకున్నారు.మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపినాగిరెడ్డి గ్రామసర్పంచ్ తియ్యగూర శివరామిరెడ్డి అధ్యక్షతన గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమపథకాల గురించి వివరించారు. రాష్ట్ర సోషల్ మీడియా కో-అర్డినేటర్ పిపి మధుసూధన్‌రెడ్డి, ఎంపిపి అర్థర్ సైమన్, గ్రామవైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, బెక్కెం నాగేశ్వర్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని పేద బడుగు బలహీనవర్గాల కోసం ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని పేదలకు అందాల్సిన పథకాలు ఎలాంటి అవినీతికి అస్కారం లేకుండా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వారి ఖాతాలోల బటన్‌నొక్కి మొత్తాలను జమచేస్తున్న వైనంపై ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు.ఈప్రభుత్వంలో కోట్లాది రూపాయలు సంక్షేమం కోసం ఖర్చుచేశామనా న్నారు. నంద్యాల రూపురేఖలు మార్చేందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామి మేరకు రింగురోడ్డు ఏర్పాటు అయిందని రూ.138 కోట్లతో అభివృద్ధి ప్రారంభం జరుగుతాయని పేర్కొన్నారు.

పేదింటి వివాహాశుభకార్యమునకు వైసిపి సీనియర్ నాయకుడు వితరణ

యువతికి నగదును అందిస్తున్న డాక్టరు రామిరెడ్డి

కోవెలకుంట్ల,డివంబరు 6,ప్రభాతవార్త : పేదవారి ఇంట్లో జరిగిందంటే అయనకు సంబందించిన పసుపు కుంకులకు సంబందించిన వస్తువులు ఖచ్చితంగా అంది ఉంటాయి.అయ నే వైసిపి సీనయర్ నాయకుడు డాక్టరు రామిరెడ్డి.కోవెలకుంట్ల పట్టణంలో ఎంతో కాలం నుండి డాక్టరు వృత్తి చేస్త పేద అడపడుచుల వివాహా శుభకార్యము కొరకు ఎవరైన అడిగితే చాలు వారికి కాదు లేదు అనేమాట అయన నోట రాదు అందుకే అయన పేదోళ్ల దేవుడు అంటారు.అందులో బాగంగా మంగలవారము కూడా పట్టణానికి చెందిన శ్రీరామ నగరుక8ఉ చెందిన మైలారిచలమయ్యకుమార్తె మానవ వివాహానికి పసుపుకుంకుమ కోసం డాక్టరు రూ 5000నగదు అందించారు.

గోనెగండ్లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

గోనెగండ్ల డిశంబరు 6 ప్రభాతవార్త : మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానికి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంను మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు మంగళవారం ప్రారంభించారు.జాతీయ టీడీపీ అధ్ యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్టేట్ కాల్ పిలుపు మేరకు,ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు గోనెగండ్ల టౌన్ బూత్ 233,234లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాని మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్,మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు,టౌన్ అధ్యక్షుడు రమేష్‌నాయుడు,నూరఅహ్మద్,యూనుస్,బేతాళ బడేసాహెబ్,రామాంజినేయులు,కులుమాల రాముడు,అడ్వకేట్ చంద్రశేఖర్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంను మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి అధికార వైసిపి ప్రభుత్వ హయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కుటుంబంలో నిరుద్యోగ సమస్య,నిత్యావసర ధరలు,మద్యపానం,కుంటుపడిన అభివృద్ధి,ఇసుక మాఫీయా,తాగునీరు సమస్య,అవినీతి,మహిళల భద్రత,కరెంట్ సమస్య,రోడ్ల సమస్య,నిధులు దుర్వినియోగం,గిట్టుబాటు ధరలు,నిలకడలేని పాలన,రాజధాని రాజకీయాలు వంటి ఏ రకమైన సమస్య ఉందొ అడిగి తెలుసుకుని ఫోన్ నెంబరు.9261292612కు మొబైల్ నుండి మిస్డ్ కాల్ ఇప్పిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అన్నారు.గ్రామంలో వారు పర్యటించారు. ఈకార్యక్రమంలో భారతం రహంతుల్లా,ఫకృద్దిన్,ఉట్ల రంగస్వామి,మునిస్వామి,మధీన,మిన్నల్లా,షేక్షవలి,రంజాన్,శాంత,అడ్వకేట్ వెంకటేశ్వర్లు,రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాశిరెడ్డినాయన ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె,డిసెంబర్6,ప్రభాతవార్త: సంజామల మండలంలోని ముక్కమల్ల-ఆల్వకొండ క్రాస్‌రోడ్డు వద్ద వెలసిన శ్రీ కాశిరెడ్డినాయన ఆశ్రమంలో 27వ ఆరాధనోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,వైసీపీ రాష్ట్ర నేతలు పోచా శీలారెడ్డి,గుండం సూర్యప్రకాష్‌రెడ్డిలు కాశిరెడ్డినాయనను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అక్కడికి చేరుకోగానే ఆలయ నిర్వాహకులు ఆహ్వానం పలికి ఘనంగా సన్మానించ